# విశాలాంధ్ర నంద్యాల

www.visalaandhra.com

కర్నూలు, గురువారం 05,అక్టోబర్ 2023


## రైతులకు నష్టపరిహారం చెల్లించాలి

తాసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా చేస్తున్న రైతులు

జాయింట్ కలెక్టర్ తో మాట్లాడుతున్న సీపీఐ నాయకులు రమేష్ బాబు, రైతులు..

విశాలాంధ్ర - జూపాడుబంగ్లా : మండలంలోని అధిక శాతం భూములు డి పట్టా భూములుగ ఉన్నాయని జాతీయ రహదారి పనులలో భాగంగా భూమి కోల్పోయిన డి పట్టాదారులకు నేషనల్ హైవే అధికారుల హామీ మేరకు తక్షణమే నష్టపరిహారం చెల్లించిన తర్వాతే పొలాలలో పనులు మొదలు పెట్టాలని లేని పక్షంలో ఆందోళన చేస్తామని స్పందించి న్యాయం చేయాలని జుపాడుబంగ్లాకి వచ్చిన జాయింట్ కలెక్టర్ రాహుల్ కుమార్ రెడ్డి కి సీపీఐ జిల్లా నాయకులు ఎం.రమేష్ బాబు, రైతులు, నాయకులు మోహన్ రెడ్డి, తంగడంచ సర్పంచ్ కరుణాకర్ రెడ్డి,మాజీ సర్పంచ్ శ్రీనివాసులు,శ్రీనివాస్ రెడ్డి,బంగ్లా బాబు బిఎస్పీ నాయకులు రాజు తదితరులు మొరపెట్టి న్యాయం చేయాలని కోరారు. బుధవారం జూపాడుబంగ్లా తహసిల్దార్ కార్యాలయం ఎదుట రైతులు పెద్ద ఎత్తున ఆందోళనకు దిగారు. వారు మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాలుగా డీ పట్టా భూములను సాగు చేసుకుంటున్న రైతులకు ఎలాంటి సమాచారం అందించకుండా దౌర్జన్యంగా చేతికొచ్చిన పంటలను దున్నేసి, నష్టపరిహారం చెల్లించకుండా హైవే అథారిటీ అధికారులు పంట పొలాలను తొలగించడం తగదన్నారు. ఏదైనా ఉంటే రైతులతో మాట్లాడి సమస్యను సానుకూలంగా పరిష్కరించాల్సిన అధికారులు ఈ విధంగా రైతుల పొలాల లోని పంటలను తొలగించడం చాలా బాధాకరమన్నారు.అనేక వందల ఎకరాల్లో వేసిన పంట పది రోజుల్లో చేతికి వస్తుందని కనికరించకుండా తొలగించడం రైతు పంటల పట్ల ఏ విధంగా ప్రేమ ఉందో కనపడుతుందన్నారు.రైతులు నేషనల్ హైవే రోడ్డు నిర్మాణానికి సహకరిస్తున్నారని రైతులకు ఆటంకాలు కల్పించడం తగదన్నారు. రిజిస్టర్ భూములకు ఇస్తున్న నష్టపరిహారాన్ని డి పట్టాదారులకు తక్షణమే అందించాలని రెవెన్యూ అధికారులే డి పట్టాలను తారుమారు చేశారని అలా కాకుండా వివక్ష చేస్తే పోరాటాలు కొనసాగిస్తామన్నారు. భూములు కోల్పోయిన రైతులకు న్యాయం కోసం ప్రత్యక్ష పోరాటానికి సిద్ధపడతామని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు తదితరులు పాల్గొన్నారు.

## 15వ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి

విశాలాంధ్ర - నంద్యాల : నవంబర్ 17,18, 19 తేదీలో జరుగు ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య 15రాష్ట్ర మహాసభ లను జయప్రదం చేయాలని సీపీఐ గోస్పాడు మండల కార్యదర్శి హరినాథ్ తెలిపారు.బుధవారం నంద్యాల నియోజకవర్గ పరిధిలోని గోస్పాడు మండల కేంద్రంలో మహాసభల గోడ పత్రికలు విడుదల చేశారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ దేశ రాజకీయాల్లో ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో మహెూన్నతమైన పోరా టాలు చేసి మహిళలకి 33% రిజర్వేషన్ కల్పించి, పార్లమెంటులోనూ శాసనసభలలోనూ మహిళా సాధికారత కోసం ఉద్యమించిన ఘన చరిత్ర ఏపీ మహిళా సమాఖ్యకు ఉందన్నారు. ఈ మహాసభలు జయప్రదానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గోస్పాడు శాఖ కార్యదర్శి మౌలా పాపన్న ,చర్ల హరిబాబు, సుబ్బమ్మ ,పోతులూరు శ్రీను,సుబ్బడు తదితరులు పాల్గొన్నారు.

## అంధులో ఆత్మస్థైర్యంతో ముందుకెళ్లాలి

విశాలాంధ్ర - బనగానపల్లి: అంధులో ఆత్మస్థైర్యంతో ముందుకెళ్లాలని మాజీ సర్పంచ్ బిసి రాజారెడ్డి పేర్కొన్నారు. రాజారెడ్డి కార్యాలయం నందు తన తండ్రి కీర్తిశేషులు బీసీ గురు రెడ్డి జ్ఞాపకార్థం శ్రీకారం చుట్టిన అంధులకు పింఛన్ పంపిణీ కార్యక్రమం బుధవారం 15వ సంవత్సరంలోకి అడుగుపెటడం జరిగింది. ఈ సందర్భంగా బీసీ రాజారెడ్డి అంధులకు ఒక్కొక్కరికి 500 చొప్పున 160 మందికి 80,000 రూపాయల నగదు అందజేశారు. అనంతరం అంధులకు వారితో పాటు వచ్చిన సహాయకులకు బిసి రాజారెడ్డి భోజన వసతి ఏర్పాటు చేయడంతో పాటు స్వయంగా వడ్డించడం జరిగింది. అలాగే అందులో బిసి రాజారెడ్డి చల్లగా ఉండాలని దీవించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బొబ్బిలి మహేశ్వర్ రెడ్డి, బలరామయ్య, రాయలసీమ సలాం, అత్తర్ కలం, రమణ, విష్ణువర్ధన్ రెడ్డి,గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక సాయం

విశాలాంధ్ర - నందికొట్కూరు : మండల పరిధిలోని అల్లూరు గ్రామానికి చెందిన వైసీపీ నాయకులు బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి ముఖ్య అనుచరుడు బోయ శేఖర్ అనారోగ్యంతో గత కొన్ని రోజుల నుండి హాస్పటల్లో ఉండడంతో బుధవారం ఏపీ షాప్ చైర్మన్ బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి దృష్టికి స్థానిక వైసీపీ నాయకులు తెలియజేయడంతో వెంటనే స్పందించిన సిద్ధార్థ రెడ్డి అతని వైద్య ఖర్చులకు గాను తనవంతుగా రూ,70 వేల రూపాయలను ఇవ్వడంతో వాటిని స్థానిక నందికొట్కూరు ఎంపీపీ మురళి కృష్ణారెడ్డి, గ్రామ వైసిపి నాయకులు అల్లంపూర్ రవి, ఓంకార్ రెడ్డిలు కర్నూల్ హాస్పిటల్ లో ఉన్న బోయ శేఖర్ కు వారి కుటుంబీకుల సమక్షంలో అందజేయడం జరిగింది. దీంతో వారి కుటుంబీకులు బైరెడ్డి సిద్ధార్థ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు.

## మౌలిక సౌకర్యాల కల్పనకు కృషి

విశాలాంధ్ర - కొలిమిగుండ్ల :మండల కేంద్ర సమీపంలోని జగనన్న కాలనీలో మౌలిక వసతుల కల్పనకు చర్యలు తీసుకుంటున్నట్లు వైకాపా మండల కన్వీనర్ అంబటి గురువిరెడ్డి తెలిపారు. బుధవారం ఆయన జగనన్న కాలనీలో పర్యటించారు.లబ్ధిదారుల ఇండ్ల నిర్మాణాలు, విద్యుత్ సౌకర్యం త్రాగునీటి సరఫరా, రహదారుల నిర్మాణం,తదితర వాటిని పరిశీలించారు.మండల కేంద్ర సమీపంలోని జగనన్న కాలనీలో చింతలాయి పల్లి,మదనంతపురం,రాఘవ రాజు పల్లి, కనకాద్రి పల్లి, ఇటిక్యాల,బెలుం సింగవరం తదితర గ్రామాలకు చెందిన 1000 పైగా లబ్ధిదారులు ఇండ్ల నిర్మాణాలను చేపట్టారని తెలిపారు. ఇప్పటికే కొంతమంది లబ్ధిదారులు ఇండ్లను నిర్మాణాలను పూర్తి చేసుకున్నారన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చెప్పినట్లుగా కొత్త గ్రామాలను నిర్మిస్తున్నామనితెలిపారు. బనగానపల్లి ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి, జెడ్పీ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి ల సహకారంతో జగనన్న కాలనీలో అన్ని వసతులను కల్పిస్తున్నట్లు తెలిపారు.

## రైతులకు ఎరువులు అందుబాటులో ఉంచాలి

విశాలాంధ్ర - కొత్తపల్లి : గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న రైతులకు ఎరువులు అందుబాటులో ఉంచాలని ఆత్మకూరు ఏడి బి.ఆంజనేయ తెలిపారు. బుధవారం మండలంలోని ఎర్రమఠం ముసలమడుగు గ్రామాల్లో ఉన్న రైతు భరోసా కేంద్రాలను మండల వ్యవసాయ అధికారి మహేష్ ఆధ్వర్యంలో ఆకస్మికంగా తనిఖీ చేయడం జరిగింది.వారు మాట్లాడుతూ గ్రామాల్లో ఉన్న రైతులకు ఎల్లప్పుడూ ఎరువులు అందుబాటులో ఉంచాలని రైతు భరోసా కేంద్రం సిబ్బందికి సూచించారు.రైతు భరోసా కేంద్రం సిబ్బంది రైతుల పంట నమోదు ఈ కేవైసీ ప్రక్రియను వేగవంతం చేయాలి అన్నారు. మండలానికి 250 క్వింటాళ్లు సెనగ విత్తనం మంజూరైనదని రైతు భరోసా కేంద్రాల ద్వారా పంపిణీ చేయబడుతుందని సూచించారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

## రిలే దీక్షలో పాల్గొన్న భూమా అఖిల ప్రియ

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ : మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు అరెస్టును నిరసిస్తూ ఆళ్లగడ్డలో రిలే నిరాహార దీక్షలు కొనసాగుతున్నాయి. బుధవారం స్థానిక మాజీ మంత్రి స్వగృహం వద్ద బాబు గారికి తోడుగా మేము సైతం అంటూ రిలే నిరాహార దీక్షలో మాజీ మంత్రి భూమా అఖిలప్రియ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రుద్రవరం టిడిపి నాయకులు ఆలమూరు నారాయణ, రాజారావు తదితరులు పాల్గొన్నారు.

## ఇంటింటి సర్వే చేయాలి

విశాలాంధ్ర - డోన్ రూరల్ : ఓటరు జాబితా ఇంటింటి సర్వే చేయాలనీ తాసిల్దార్ విద్యాసాగర్ అన్నారు. స్థానిక తాసిల్దార్ కార్యాలయంలో విద్యాసాగర్ మాట్లాడుతు ఎస్ ఆర్ ఆర్ లో 2024 సవరణ కార్యక్రమంలో భాగంగా చనిపోయిన ఓటర్లు, ప్రస్తుత ప్రదేశము నుండి శాశ్వతముగా వెళ్ళిపోయినవారు,ఆయా ప్రాంతాలలో లేని వారి ఓట్ల విషయమై జిల్లా ఎన్నికల అధికారి యిచ్చిన సూచనల మేరకు మండలం లోని అందరూ ఎలక్షన్ సూపర్ వైజర్స్ కు ఫారం -7 ఫారం -13 మరియు ఫారం -14 నోటీసులు పంపి విచారణ చేపట్టి ఆ తరువాత తదుపరి చర్య తీసుకొనుటకు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో వీఆర్వోలు మరియు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.


## Change of Name

I SHAIK SHAHIN W/o SIRAJUDDDIN BUKKAPATNAM My Daughter name is BUKKAPATNAM SHAYAAN (old name) I want to changed my Daughter name BUKKAPATNAM SHAYAAN (old name) to SHAIK HINZA SHAYAN (new name) H. No. 9-5-13/82, Flot no. 22, Champapet, Saidabad,Hyderabad - 500059,Hyderabad Dist. Telangana state that known as SHAIK HINZA SHAYAN (new name)


## టీడీపీ నిరాహార దీక్షకు సీపీఐ సంఘీభావం

విశాలాంధ్ర - ఆత్మకూరు రూరల్ : మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అరెస్టుకు నిరసనగా 22వ రోజు బుధవారం స్థానిక ఆర్టీసీ బస్టాండ్ ఎదురుగా చేపట్టిన రిలే నిరాహార దీక్షలకు సంఘీభావం తెలిపిన భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ తాలూకా కార్యదర్శి శ్రీనివాసులు మరియు కార్యకర్తలు అనంతరం సిపిఐ కార్యదర్శి శ్రీనివాసులు మాట్లాడుతూ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాజ్యాంగ వ్యతిరేకంగా చంద్రబాబు నాయుడు అరెస్ట్ చేశారని విమర్శించారు ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి కమ్యూనిస్టులు ఎంతకు అమ్ముడుపోయారని అనడం శోచనీయమన్నారు తమ పార్టీ తరఫున రాజ్యసభ సభ్యత్వాన్ని అదాని శిష్య బృందానికి ఇచ్చినప్పుడు తమ పార్టీ ఎంత కు అమ్ముడా పోయిందో చెప్పాలని ఆయన విమర్శించారు తెలుగుదేశం పార్టీ నిరాహార దీక్షలో పాల్గొన్న టిడిపి నాయకులకు కార్యకర్తలకు నవంబర్ 17,18,19 తేదీలలో నంద్యాలలో జరుగు ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య 15 రాష్ట్ర మహాసభల కరపత్రాలను పంపిణీ చేస్తున్న మహిళా సమాఖ్య తాలూకా అధ్యక్ష కార్యదర్శులు స్వాతి ప్రశాంత్ కుమారి తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య అధ్యక్ష కార్యదర్శులు స్వాతి ప్రశాంతకుమారి కొత్తపల్లి మండల కార్యదర్శి వెంకటశివుడు ఏఐటీయూసీ నాయకులు చాంద్ బాషా లల్లు షబ్బీర్ అహ్మద్ ముత్తు హుస్సేన్ రసూల్ పుల్లయ్య శిక్షావలి చాంద్ బాషా మా భాష అలీ షేర్ రజాక్ మియా విజయ్ వీరేష్ దుర్గ ఖాదర్ వలీ జాకీర్ అహమద్ హుస్సేన్ సోప్పావలి హబీబ్ తదితరులు పాల్గొన్నారు.

## నంద్యాల అభివృద్ధిపై... చర్చకు సిద్ధమా

### శిల్పాకు సవాల్ విసిరిన మాజీ ఎమ్మెల్యే భూమా

విశాలాంధ్ర - నంద్యాల : నంద్యాల అభివృద్ధిపై ఎనీ వేర్.. ఎనీ సెంటర్... చర్చకు తాను సిద్ధమని నంద్యాల ఎమ్మెల్యే శిల్పా రవికి మాజీ ఎమ్మెల్యే భూమా సవాల్ విసిరారు. ఈ సందర్భంగా నిర్వహించిన విలేకరుల సమావేశం లో భూమా బ్రహ్మానందరెడ్డి మాట్లాడుతూ నిన్న ఎమ్మెల్యే శిల్పా నిర్వహించిన ప్రెస్ మీట్ లోని అంశాలను తీవ్రంగా ఖండించారు. సన్ డే ఎమ్మెల్యే స్థానికంగా వుండి నిజాలు మాట్లాడాలని హితవు పలికారు. బొగ్గులైన్ నిర్వాసితులకు తాను అండగా వుంటే జీర్ణించుకొలేక ఏదో మాట్లాడుతున్నారని,నిర్వాసితుల పక్షాన నిలబడి సర్దిచెప్పకుండా వందలాది మంది పోలీసు లను ఎందుకు పంపారని ప్రశ్నించారు. తాను అభివృద్ధికి ఎప్పుడూ అడ్డుపడ లేదని,వారికి సరైన వసతులు,రహదారి కల్పించి ఖాళీ చేయించాలని మాత్రమే డిమాండ్ చేశానన్నారు. తాను అధికారంలో వున్న ఏడాదిలో పార్కులకు, వంతెనలు, రోడ్లకు అనేక రకాల అభివృద్ధి పనులకు శ్రీకారం చుడితే ఈ రోజు తాను ఏదో చేశానని చెప్పుకుంటూ పదేపదే తామేదో అడ్డు పడుతున్నామని కోర్టుకు వెళ్ళామని నీచాతి నీచమైన అబద్ధాలు చెప్పడం ఎమ్మెల్యే శిల్పాకు మంచి పద్ధతి కాదన్నారు. డబ్బుతో రాజకీయం చేస్తున్నారని, డబ్బు లేకుండా వచ్చే ఎన్నికల్లో పోటీ చేసి నాపై గెలిచే దమ్ముందా అంటూ భూమా ప్రశ్నించారు. మీ డబ్బు రాజకీయాలు మాని అబద్ధాలు విడనాడి రాజకీయం చెయ్యాలని భూమా హితవు పలికారు.

## మిల్లెట్స్ ప్రాసెసింగ్ యూనిట్ నిర్మాణానికి భూమి పూజ

విశాలాంధ్ర - నంద్యాల : నంద్యాల మండలం రాయమాల్పురం గ్రామంలో 4కోట్ల 40లక్షలతో మిల్లెట్స్ ప్రాసెసింగ్ యూనిట్ నిర్మాణానికి ఎంపీ పోచా రెడ్డి బ్రహ్మానందరెడ్డి, ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డిలు భూమి పూజ నిర్వహించారు. మిల్లెట్స్ కు అత్యధిక ప్రాధాన్యతనిస్తూ మన దైనందిన ఆహారంలో పోషకాహారాన్ని తీసుకోవాలని, అందరు ఆరోగ్యంగా ఉండాలన్న సంకల్పంతో రాష్ట్ర ముఖ్యమంత్రి మిల్లెట్స్ పంటను సాగు చేసేందుకు అలాగే వాటిని ప్రాసెసింగ్ చేసేందుకు ప్రత్యేక యూనిట్ల ఏర్పాటుకు శ్రీకారం చుట్టారు. ఇందులో భాగంగా బుధవారం తాడేపల్లి కార్యాలయం నుండి సిఎం జగన్ వివిధ జిల్లాల పరిధిలో ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు, సెకెండరీ మిల్లెట్ యూనిట్లను వర్చువల్ విధానంలో ప్రారంభించారు. ఇందులో భాగంగా రాయమాల్పురం గ్రామంలో 4కోట్ల 40లక్షల వ్యయంతో నిర్మించనున్న మిల్లెట్స్ ప్రాసెసింగ్ యూనిట్ కు ఎంపి పోచా,ఎమ్మెల్యే శిల్పా,ఎమ్మెల్సీ ఇసాక్ బాష, జిల్లా పరిషత్ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి, జిల్లా కలెక్టర్ డా. మనజీర్ జిలాని సమున్, మైనార్టీ సంక్షేమ అభివృద్ధి సలహాదారు హబిబుల్లా భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీ, ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని రైతులకు లాభదాయక పంటలను సాగుచేసుకొనేందుకు ప్రోత్సాహాన్ని అందిస్తూ చిరుధాన్యాల వైపు రైతులను, ప్రజలను దగ్గర చేసేందుకు వాటిని ఆహారంగా తీసుకోవడం ద్వారా ఆరోగ్యం మరింత మెరుగుపడుతుందన్నారు. కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ మండలి చైర్మన్ వంగాల భరత్ కుమార్ రెడ్డి, రాష్ట్ర మార్క్ఫెడ్ చైర్మన్ పీపీ నాగిరెడ్డి, మార్కెట్ యార్డు చైర్మన్ మహేశ్వరరెడ్డి, ఏపీ ఫుడ్ ప్రాసెసింగ్ చైర్మన్ డా. కల్లూరి రామలింగారెడ్డి, ఏపీఎస్పీడీసీఎల్ డైరెక్టర్ శశికళరెడ్డి, ఎంపీపీ శెట్టి ప్రభాకర్ అధికారులు, రైతులు పాల్గొన్నారు.

## మద్యం దుకాణం ఆకస్మిక తనిఖీ

విశాలాంధ్ర - చాగలమర్రి : మండలం లోని ముత్యాలపాడు గ్రామంలో గల ప్రభుత్వ మద్యం దుకాణాన్ని సత్యసాయి జిల్లా ఎక్సైజ్ స్క్వాడ్ అధికారులు బుధవారం అకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా దుకాణంలోని వివిధ రికార్డులను,స్టాక్ ను పరిశీలించారు. సందర్భంగా మద్యం కొనుగోలు చేసే వ్యక్తులను అధిక ధరలకు విక్రయిస్తున్నారా లేదా అని ఆరా తీసారు. అనంతరం వారు మాట్లాడుతూ రాష్ట్ర ఎక్సైజ్ కమీషనర్,నంద్యాల జిల్లా ఎక్సైజ్ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ప్రభుత్వ మద్యం దుకాణాన్ని తనిఖీ చేయడం జరిగిందన్నారు.మద్యాన్ని అధిక ధరలకు విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.అలాగే మద్యం దుకాణదారులు సమయ పాలన పాటించాలన్నారు. స్క్వాడ్ ఎస్ఐ నారాయణ,ఎక్సైజ్ హెడ్ కానిస్టేబుల్ కృష్ణయ్య,కానిస్టేబుళ్ళు అయ్యప్ప, కమాల్,దుకాణ నిర్వాహకులు జయచంద్ర,ప్రతాప్,నరసింహుడు, మహమ్మద్ హుసేన్లు పాల్గొన్నారు.

## ప్రజల ఇంటి వద్దకే వైద్య సేవలు

విశాలాంధ్ర - అవుకు : రాష్ట్ర ప్రభుత్వము ఎంతో ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ద్వారా పేద ప్రజల ఇంటి వద్దకే వైద్య సదుపాయాలను సమకూరుస్తున్నట్లు సచివాలయ కన్వీనర్ కొమ్మిసాని చిన్న కంబగిరి స్వామి అన్నారు. మండలంలోని చెర్లోపల్లి గ్రామంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని వైద్యులు రెడ్డి యమునా , రాజేష్, శ్రీలక్ష్మీ ల ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించారు. 410 మంది కి వైద్య పరీక్షలు నిర్వహించినట్లు వైద్యులు తెలిపారు. వీరిలో 35 మందిని జిల్లా ఆసుపత్రికి రిఫర్ చేసినట్లు తెలిపారు. 77 మందికి కంటి పరీక్షలు నిర్వహించి ముగ్గురికి కంటి అద్దాలు ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వెంకటేశ్వర్ రెడ్డి, జిల్లా మలేరియా అధికారి కామేశ్వరరావు, సర్పంచ్ కొమ్మసాని మహాలక్ష్మి, ఏఎన్ఎంలు, మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్లు, ఆయాలు ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

## బాబు కోసం మేము సైతం

విశాలాంధ్ర - ఆత్మకూరు టౌన్ : చంద్రబాబు అక్రమ అరెస్టును ఖండిస్తూ రాష్ట్ర మైనార్టీ కార్పొరేషన్ ,రాష్ట్ర హజ్ కమిటీ మాజీ చైర్మన్ మోమిన్ అహమ్మద్ హుసేన్ ఆధ్వర్యంలో ఆత్మకూరు మున్సిపాలిటీ 7,9వ వార్డుల్లో నంద్యాల టర్నింగ్, కొత్తపేట నందు ప్రజా చైతన్య కార్యక్రమం జరిగింది. బాబాయి హత్య కేసులో అడ్డంగా దొరికిన ఎంపీ అవినాష్ రెడ్డిని అరెస్టు చేయలేని ఈ రాష్ట్ర ప్రభుత్వం సిబిఐ అధికారులు, ప్రతిపక్ష నాయ కుడిని అరెస్టు చేశారంటే అది మేము సహకారించామని మాకు ప్రజాస్వామ్యాలు,చట్టాలు అంటే గౌరవం ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి అధికార ప్రతినిధి మోమిన్ ముస్తఫా,జిల్లా పార్టీ మాజీ ఉపాధ్యక్షులు ఇస్మాయిల్ జబివుల్లా,గౌస్ మాలిక్,జాకీర్ హుస్సేన్ 7,9 వ వార్డు నాయకులు సోడా రహీమాని,నబిసా,రియాజ్,షేర్ అలీ,జకీర్, రఫీక్, మాసుం వలీ,బషీర్,మాలిక్ బాషా, తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర అభివృద్ధి చంద్రబాబుతోనే సాధ్యం

విశాలాంధ్ర - నందికొట్కూరు : రాష్ట్ర అభివృద్ధి టిడిపి అధినేత మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు తోనే సాధ్యమవుతుందని టిడిపి నంద్యాల పార్లమెంట్ ఇంచార్జ్ మాండ్ర శివానందరెడ్డి అన్నారు. బుధవా రం పట్టణంలోని స్థానిక పొట్టి శ్రీరాములు విగ్రహం నందు చంద్రబాబు అరెస్టుకు నిరసనగా చేపట్టిన రిలే నిరాహార దీక్షలు 22వ రోజుకు చేరుకోవడం జరిగింది.ఈ దీక్షలకు మాండ్ర శివానందరెడ్డి, టిడిపి నంది కొట్కూరు ఇంచార్జి గౌరు వెంకటరెడ్డి, నందికొట్కూరు నియోజకవర్గం మండలాల లీడర్లు, కార్యకర్తలు భారీ ఎత్తున సామూహిక నిరాహారదీక్ష లకు సంఘీభావంగా మద్దతు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఖాతా రమేష్ రెడ్డి,నాగాలూటి రవి, బాబు సాహెబ్, జయ సూర్య,ముత్తు జావలి,టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## బాబును అణగతొక్కలంటే తిరుగుబాటే..

విశాలాంధ్ర - నంద్యాల : మాజీ ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడిని జైల్లో పెట్టి అణగతొక్కలని ఎంత ప్రయత్నిస్తే తిరుగుబాటు అంతే ఎత్తున వుప్పెనలా ఎగిసిపడ్తుతుందని నంద్యాల మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మానంద రెడ్డి హెచ్చరించారు. చంద్రబాబు అక్రమ అరెస్టుకు నిరసనగా నంద్యాల పట్టణంలో క్రిస్టియన్ జేఏసి నేతల ఆధ్వర్యం లో పట్టణంలోని ఆర్ కె ఫంక్షన్ హాల్ నుండి బొమ్మలసత్రం అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించారు.ఈ ర్యాలీలో మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మానందరెడ్డి, టిడిపి నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ మద్దుతు పలికారు. ర్యాలీగా చేరుకున్న జేఏసి నేతలతో కలిసి రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో అధిక సంఖ్యలో క్రిస్టియన్ నేతలు పాల్గొన్నారు.

## చంద్రబాబు అరెస్టుకు వ్యతిరేకంగా దీక్షలు

విశాలాంధ్ర - బనగానపల్లె : తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టును ఖండిస్తూ మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్దన్ రెడ్డి ఆదేశాల మేరకు బనగానపల్లె పట్టణంలో స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు వాల్మీకి సంఘం ఆధ్వర్యంలో సామూహిక నిరాహారదీక్ష కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్దన్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో నంద్యాల జిల్లా తెలుగు యువత అధ్యక్షుడు బొబ్బల గోపాల్ రెడ్డి, పాతపాడు సర్పంచ్ బెడుదల మహేశ్వర్ రెడ్డి, యాగంటి పల్లె ఉపసర్పంచ్ బండి మౌలిశ్వర రెడ్డి, బాల నాయుడు, రాయలసీమ సలాం, అత్తర్ కలాం, ప్రసాద్, ఖాదర్, బిసి సెల్ అధ్యక్షుడు భూషణన, టిడిపి కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## బైపాస్ రోడ్డు నిర్మించండి

విశాలాంధ్ర కోవెలకుంట్ల : కోవెలకుంట్ల కు బైపాస్ రోడ్డు ఏర్పాటు చేయమని. ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి గారికి కుందూ పోరాట సమితి కన్వీనర్ కామని వేణుగోపాల్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఆయన ప్రస్తుతం ఆర్టీసీ బస్ స్టాండ్ రోడ్డు.విస్తరణ పనులు. జరుగుతున్న విషయం ప్రస్తావిస్తూ. ఇంతకాలానికి పెండింగ్ లో ఉన్న రోడ్డు నిర్మాణం జరుగుతుండడం చాలా హర్షించ దగ్గ విషయమన్నారు. కానీ సదరు రోడ్డు నిర్మాణం వల్ల ట్రాఫిక్ కు ఎంత ఇబ్బంది పడుతున్నది అందరికీ తెలిసిన విషయమే నని అంటూ అదే బైపాస్ రోడ్డు వుంటే ఇటువంటి ఇబ్బందులు భవిష్యత్ లో జరగవని అన్నారు. పెరుగుతున్న జనాభా వాహనాల రాకపోకలను దృష్టిలో పెట్టుకొని కోవెలకుంట్ల కు బైపాస్ రోడ్డు తప్పని సరిగా ఏర్పాటు చెయ్యమని ఆయన ఎమ్మెల్యే కు అధికారుల కూ విజ్ఞప్తి చేశారు.

## పక్క రాష్ట్రాల జీవాలు...వలస బాట

విశాలాంధ్ర - రుద్రవరం : మండల కేంద్రానికి సమీపంలో ఉన్న నల్లమల అడవి ప్రాంతంలోని గుట్టకొండ లక్ష్మీనరసింహస్వామి ప్రాంతంలోకి మేత కోసం గొర్రెలు మేకలు లను తోలుకొని పక్క రాష్ట్రమైన కర్ణాటక రాష్ట్రం నుండి మేత కోసం జీవాలను తోలుకొని కర్ణాటక వాసులు చేరుకున్నారు. కర్ణాటక రాష్ట్రంలో వర్షాలు కురువక పోవడంతో అక్కడ మనుషులు నానా అవస్థలు పడడంతో పాటు మూగజీవాలకు మేతలేక ఎన్నో ఇబ్బందులు పడడంతో జీవాలను బ్రతికించుకోవాలన్న ఆశతో ఆంధ్ర రాష్ట్రంలో వర్షాలు కురవడంతో జీవాలకు మేత దొరుకుతుందని ఆశతో పలు ప్రాంతాలకు జీవాలను తోలుకొని మేత కోసం వచ్చామని కర్ణాటక వాసులు తెలిపారు.

## ఫారం భూములను అభివృద్ధి చేయండి

విశాలాంధ్ర - జూపాడు బంగ్లా : తంగడంచ ఫారం భూములను అభివృద్ధి చేయకపోవడం వల్ల అటవీ భూములుగా మారిపో యాయని అటు ప్రభుత్వానికి గాని ఇటు ప్రజలకు గాని ఎలాంటి ఉపయోగం లేదని, రైతు భరోసా కేంద్రాల్లో ఉండాల్సిన యూరియా ప్రైవేట్ దుకాణాల కేంద్రాల్లో నిలయంగా మారిందని, అధికారుల నిర్లక్ష్యం వల్ల రైతులు సబ్సిడీ విత్తనాలను మందులను కోల్పోతున్నారని, నందికొట్కూరు నియోజకవర్గం లో నకిలీ దందా నడుస్తుందని దీని పై రాష్ట్ర స్థాయి స్పెషల్ అధికారిచే విచారణ జరిపించాలని సిపిఐ జిల్లా నాయకులు ఎం.రమేష్ బాబు రాష్ట్ర వ్యవసాయ శాఖ డైరెక్టర్ ని కోరారు. తంగేడంచ ఫారమ్ భూముల పరిశీలనకు వచ్చిన వారిని కలిసి సమస్యలను వివరించి వినతిపత్రం అందించారు.ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు నాగేశ్వరరావు, మక్బూల్ బాషా తదితరులు పాల్గొన్నారు.

## మానవాళి మనుగడ అడవులతో ముడిపడింది

విశాలాంధ్ర - బేతంచెర్ల రూరల్ : మానవాళి మనుగడకు అడవులతోనే ముడిపడిందని బేతంచెర్ల,ఆర్,ఎస్ రంగాపురం బిట్ అధికారి జయమ్మ, అవుకు బిట్ అధికారి సురేంద్ర నాయుడులు అన్నారు. బుధవారం పట్టణ సమీపంలోని కస్తూరిభా పాఠశాల నందు వన్యప్రాణుల వారోత్సవాలను పురస్కరించుకొని విద్యార్థులకు అడవుల ప్రాముఖ్యత,పుణ్యప్రాణుల సంరక్షణ పై జిల్లా అటవీ శాఖ అధికారి ఆదేశాల మేరకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈకార్యక్రమంలోఅటవీశాఖ,పాఠశాల సిబ్బంది,పాల్గొన్నారు.

## ఆరోగ్య సురక్షతో సంపూర్ణ ఆరోగ్యం

విశాలాంధ్ర - ఉయ్యాలవాడ : ప్రతి ఒక్కరూ సంపూర్ణ ఆరోగ్యంగా ఉండాలన్న ఉద్దేశంతోనే గ్రామాల్లో రాష్ట్ర ప్రభుత్వం జగనన్న ఆరోగ్య సురక్ష పేరుతో వైద్య శిబిరాలు ఏర్పాటు చేస్తూ ఉందని మండల అధ్యక్షురాలు బుడ్డ భాగ్యమ్మ అన్నారు. బుధవారం మండలంలోని బోడెమ్మనూరు గ్రామంలో నిర్వహించిన శిబిరంలో ఎంపీపీ వైద్య పరీక్షలు చేయించుకున్నారు. ఈ శిబిరంలో 235 మందికి ఆర్థోపెడిక్ వైద్యులు ప్రవీణ్ కుమార్, జనరల్ సర్జన్ ఎండి శ్రీకాంత్ రెడ్డి, వైద్యాధికారులు ప్రియాంక, అశోకులు వైద్య పరీక్షలు నిర్వహించి, ఉచితంగా మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీడీవో ఉమామహేశ్వరరావు,ఎస్ఐ సత్యనారాయణ, పాల్గొన్నారు.

## ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సన్మానం

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ: పట్టణంలోని శిల్ప నేచర్ వద్ద ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆళ్లగడ్డ ఐఎంఏ సీనియర్ సభ్యులైన డాక్టర్ రామలింగారెడ్డి, డాక్టర్ శీలం నర్సింహారెడ్డిలను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఐఎంఏ కార్యవర్గం అధ్యక్షులు డాక్టర్ రవికృష్ణ, సభ్యులు డాక్టర్ సుబ్బారెడ్డి, విజయ భాస్కర్, అనిల్ తదితరులు ఐఎంఏ చేస్తున్న సేవల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు రాంగోపాల్ రెడ్డి, సురేంద్ర నాథ్ రెడ్డి, కృష్ణమోహన్ రెడ్డి, రామకృష్ణారెడ్డి, వసంత, సుజాత, సుధ తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ నిధులతో సిసి రోడ్ల నిర్మాణాలు

విశాలాంధ్ర - రుద్రవరం : జాతీయ ఉపాధి హామీ పథకం నిధులు రూ 60 లక్షలతో మండల పరిధిలోని గ్రామాలలో సిసి రోడ్ల నిర్మాణాలు చేపడుతున్నట్లు పుట్టాలమ్మ దేవస్థానం కమిటీ చైర్మన్ సీనియర్ వైయస్సార్సీపి నాయకులు గంగుల మనోహర్ రెడ్డి తెలిపారు. బుధవారం ఎర్రగుడిదిన్నె గ్రామం లోని ఆయన స్వగృహంలో విలేకరులతో మాట్లాడారు. 100% మండలంలో సిసిరోడ్ల నిర్మాణాలు ఉండాలనే లక్ష్యంతో ప్రభుత్వం ఉపాధి హామీ పథకం ద్వారా రుద్రవరం రూ15 లక్షలు, ఆలమూరు రూ 10లక్షలు, కోటకొండ రూ 5 లక్షలు, ముత్తలూరు 5లక్షలు ,నల్ల వాగు పల్లి రూ 5లక్షలు, పేరూరు రూ 3లక్షలు, బి నాగిరెడ్డిపల్లె రూ,2 లక్షలు, చిలకలూరు రూ 5 లక్షలు, మందలూరు రూ 5 లక్షలు, చందలూరు రూ 5 లక్షల ప్రకారము నిధులు మంజూరయ్యాయి అన్నారు ఈ నిధులతో త్వరలోనే సిసి రోడ్ల నిర్మాణాలు మొదలు పెట్టడం జరుగుతుందని ఆయన తెలిపారు.

## వన్యప్రాణుల సంరక్షణ అందరి బాధ్యత

విశాలాంధ్ర - చాగలమర్రి : వన్యప్రాణుల సంరక్షణ అందరి బాధ్యత అని డి.వనిపెంట ఫారెస్ట్ సెక్షన్ అధికారి పెద్దన్న తెలిపారు.పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో జిల్లా అటవీశాఖ అధికారి వినీత్ కుమార్,రుద్రవరం రేంజర్ శ్రీప్రతి నాయుడు ఆదేశాల మేరకు వన్యప్రాణుల సంరక్షణ వారోత్సవాలలు నిర్వహించారు. అనంతరం ర్యాలీ నిర్వహించారు. హెచ్ఎం విజయలక్ష్మి,ఎఫ్బీఓలు మదన్,నాగేష్,సుభాష్,ప్రొటెక్షన్ వాచర్లు నరసింహ,రాముడ, ఉపాధ్యాయు లు,విద్యార్థినీలు పాల్గొన్నారు.

విశాలాంధ్ర కర్నూలు

www.visalaandhra.com

కర్నూలు, గురువారం 05, అక్టోబర్ 2023




## ప్రభుత్వ వైద్యశాలకు విరాళం

**విశాలాంధ్ర - కర్నూలు వైద్యశాల :** కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాలకు సద్గురు దత్త కృపాలయం వారు దాదాపుగా 5 లక్షల విలువైన హాస్పిటల్‌కి కావలసిన సామాగ్రిని కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాల పర్యవేక్షణ వారికి అందజేశారు. ఈ సందర్భంగా హాస్పిటల్ పర్యవేక్షకులు డాక్టర్ వెంకట రంగారెడ్డి మాట్లాడుతూ మేము అడిగిన వెంటనే సద్గురు దత్త కృపాలన వారు స్పందించి విలువైన సామాగ్రిని హాస్పిటల్కు అందించినందుకు సొసైటీ వారికి ప్రత్యేకమైన అభినందనలు తెలిపారు. సద్గురు దత్త కృపాలయం వారు గత 12 సంవత్సరాల నుండి క్రమం తప్పకుండా హాస్పిటల్లో రోగులకు మధ్యాహ్నం భోజనమును అందిస్తున్నారని ఇతర సేవా కార్యక్రమాలు కూడా చేస్తూ వైకుంఠ క్షేత్రం ద్వారా ఇంటి విజువల్ వెహికల్స్ కర్నూలు పుర ప్రజలకు సేవలందిస్తున్నారని వారిని కొనియాడారు. సద్గురు దత్త కృపాలయం సొసైటీలో ఉన్న ప్రతి ఒక్క సభ్యునికి పేరుపేరునా ప్రత్యేకమైన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమానికి సద్గురు దత్త కృపాలయం అధ్యక్ష కార్యదర్శులు వారి సిబ్బంది మరియు హాస్పిటల్లోని ప్రముఖ వైద్యులు హాస్పిటల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వైఎస్సార్ హెల్త్ క్లినిక్ భవనాలు ప్రారంభం

**విశాలాంధ్ర - మంత్రాలయం :** రాజకీయాలకు అతీతంగా ప్రజలకు మంచి చేయడమే మా లక్ష్యమని టీటీడీ పాలకమండలి సభ్యులు వై. సీతారామిరెడ్డి ఎమ్మెల్యే వై. బాలనాగిరెడ్డి అన్నారు. బుధవారం మండల పరిధిలోని చెట్నేహళ్లి, మంత్రాలయం గ్రామాల్లో నూతనంగా నిర్మించిన ఆర్బీకే, వైఎస్సార్ హెల్త్ క్లినిక్ భవనాలను వైఎస్సార్సీపీ మండల అధ్యక్షులు జి.భీమారెడ్డి, ఇన్ చార్జ్ విశ్వనాథ్ రెడ్డి, సర్పంచ్ తెల్లబండ్ల భీమయ్య ల నేతృత్వంలో ప్రారంభించారు. ముందుగా తుంగభద్ర గ్రామంలో నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే వై.బాలనాగిరెడ్డి ఖరీదైన వైద్య సేవలను సీఎం వై. ఎస్. జగన్ మోహన్ రెడ్డి ఇంటి వద్ద కే వైద్య సిబ్బంది వచ్చి వారి కి ఏ రకమ్మైన వైద్య సేవలు అందించాలని సర్వే చేసి గ్రామంలో వైద్య శిబిరం ఏర్పాటు చేసి వైద్య పరీక్షలు నిర్వహించి వారికి అవసరమైన మందులను అందజేయడం ఎంతో అభినందనీయమని అన్నారు. చెట్నేహళ్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన ఆర్బీకే, అంగన్ వాడీ కేంద్రాల ను వై. సీతారామిరెడ్డి ఎమ్మెల్యే వై. బాలనాగిరెడ్డి చేతుల మీదుగా ప్రారంభించారు. మంత్రాలయం లోని సొసైటి (శీనన్న పెట్రోలు బంక్) వద్ద నుంచి దాదాపు 400 బైకులతో నిర్వహించిన బైక్ ర్యాలీ లో పాల్గొన్ని సంత మార్కెట్ లో ఆర్బీకే, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వద్ద ఆర్బీకే, వైఎస్సార్ హెల్త్ క్లినిక్ భవనాలను ఇరువురి చేతుల మీదుగా ప్రారంభించారు. అనంతరం వైస్ ఎంపీపీ పులికుక్క రాఘవేంద్ర గారి తల్లి పులికుక్క భీమక్క ను ఎమ్మెల్యే వై. బాలనాగిరెడ్డి మాట్లాడి ఆరోగ్య స్థితి గతులను అడిగి తెలుసుకున్నారు. తుంగభద్ర నది తీరం లో జగదీష్ స్వామి నూతనంగా ఏర్పాటు చేసిన హోటల్ ను సందర్శించి అల్పాహారం స్వీకరించారు. రాఘవేంద్ర నగర్ లో నివాసముంటున్న శివరాం బ్రదర్స్ లో ఒక్కరైన చిన్నారెడ్డి ఇటీవలే కర్నూలు ఆసుపత్రిలో గుండె ఆపరేషన్ చేయించుకుని ఇంటికి చేరుకున్న చిన్నారెడ్డి ని ఎమ్మెల్యే వై. బాలనాగిరెడ్డి ఫ్రూట్స్ అందజేసి ధైర్యం చెప్పారు. అంతకు ముందు శివరాం, బంగారు బాబు ఎమ్మెల్యే అన్న కు పూలమాల వేసి స్వాగతం పలికారు.. బైక్ ర్యాలీ లో పాల్గొన్న ప్రతి ఒక్కరికీ ఎమ్మెల్యే పేరు పేరున కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో పోలీసు అధికారులు, మండల అధికారులు, ఆయా గ్రామాల ప్రజా ప్రతినిధులు, వైఎస్సార్సీపీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, రాంపురం రెడ్డి సోదరుల అభిమానులు తదితరులు ఉన్నారు.

## టీడీపీ కార్యకర్తను పరామర్శించిన గౌరు

**విశాలాంధ్ర - కర్నూల్ లీగల్ :** పాణ్యం నియోజవర్గ పరిధిలో ఉన్న ఓ నన్నూరు గ్రామానికి చెందిన టీడీపీ కార్యకర్త బొంగు మద్దిలేటి అరోగ్యంతో రమేష్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నాడు. విజయం తెలుసుకున్న టీడీపీ సీనియర్ నాయకులు గౌరు వెంకటరెడ్డి బుధవారం వైద్యశాలకు వెళ్లి పరామర్శించి మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్లను కోరారు. ఈయన వెంట ఓర్వకల్లు మండల సీనియర్ నాయకులు నన్నూరు విశ్వేశ్వర రెడ్డి తదితరులు ఉన్నారు.

## న్యాయవాదులు విధులు బహిష్కరణ

**విశాలాంధ్ర - కర్నూలు లీగల్ :** విజయవాడలో న్యాయవాదుల ఇండ్లలో ఎన్ ఐ ఏ సోదాలు నిర్వహించినప్పటికీ రాష్ట్రవ్యాప్తంగా న్యాయవాదులు విధులను బహిష్కరిస్తున్నట్లు న్యాయవాదులు తెలిపారు. బుధవారం కర్నూల్ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జిల్లా కార్యవర్గం సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షులు నాగభూషణం నాయుడు,ప్రధాన కార్యదర్శి ఎంవి చక్రపాణి మాట్లాడుతూ పెనుకొండలో తిప్పే నాయక్ అనే అడ్వకేట్ పైన దాడి చేసినందుకు విధులను బహిష్కరిస్తున్నట్లు వారు తెలిపారు. ప్రతి పిటిషన్ పైన 20 రూపాయల స్టాంపును బార్ కౌన్సిల్ మెంబర్స్ నిర్వహించిన దానికి వ్యతిరేకంగా న్యాయవాదులు స్టాంపును 20 మినహాయింపు ఇవ్వాలని న్యాయవాదులు ఏకాభిప్రాయంతో విధులను బహిష్కరిస్తున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామసభల ద్వారా ఉపాధి పనులు గుర్తింపు

**విశాలాంధ్ర - పెద్దకడబూరు :** గ్రామసభల ద్వారా ఉపాధి పనులను గుర్తించడం జరుగుతుందని ఏపీఓ రామన్న అన్నారు. బుధవారం మండల పరిధిలోని బసలదొడ్డి, ముచ్చిగిరి, మేకడోన, కల్లుకుంట, తారాపురం, హెచ్ మురవణి గ్రామాల్లో ఉపాధి పనుల గుర్తింపుపై ఏపీఓ రామన్న ఆధ్వర్యంలో గ్రామసభలు నిర్వహించారు. 2024-25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ఉపాధి పనులను గుర్తించే నేపథ్యంలో గ్రామసభలలో చర్చించారు. రైతులు తమకు కావాల్సిన పనులను రాయించుకోవచ్చునని ఉపాధి సిబ్బంది తెలిపారు. మేటీలు కూడా మీ గ్రూపులకు కావలసిన పనులను ఖచ్చితంగా రాయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు శివరాం, ఈసి ఖాదర్ భాష, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపిటిసిలు, ఉప సర్పంచులు, సచివాలయ సిబ్బంది, గ్రామ పెద్దలు, పొదుపు సంఘాల లీడర్లు, ఉపాధి మేట్లు తదితరులు పాల్గొన్నారు.

## పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

**విశాలాంధ్ర - హొళగుంద :** మండలంలోని గజ్జహల్లి గ్రామ ప్రజలు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని వైకాపా నాయకుడు గిరిమల్ల విజ్ఞప్తి చేశారు. స్వచ్ఛభారత్ స్వచ్ఛ్ ఆంధ్ర ప్రదేశ్ చేయడానికి ప్రజలందరూ నడుం బిగించాలన్నారు. సర్పంచ్ ఆరుభట్ల నాగమ్మ ఆధ్వర్యంలో విద్యార్థులు ఉపాధ్యాయులతో పురవీధుల గుండా ర్యాలీ నిర్వహించారు. ఎక్కడబడితే అక్కడ వేయకుండా చెత్తబుట్టలు వేయాలని వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని ప్లాస్టిక్ కవర్లను ఉపయోగించవద్దని కోరారు. ప్లాస్టిక్ కవర్లు వాడడం వల్ల గ్రామంలో పారిశుధ్యంలోకించి రోగాలు ఎక్కువ వస్తాయని దీనివల్ల డెంగ్యూ మలేరియా టైఫాయిడ్ లాంటి వ్యాధులు ప్రబలుతాయన్నారు. స్వచ్ఛభారత్ స్వచ్ఛ ఆంధ్ర ప్రదేశ్ కోసం ప్రజలందరూ సహకరిస్తారని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఉపాధ్యాయులు వైద్య ఆరోగ్య సిబ్బంది, వైకాపా నాయకుడు గిరిమల ,రాము, తదితరులు పాల్గొన్నారు.

## ఈఓ ఆర్‌డి గా మురళీమోహన్

**విశాలాంధ్ర - క్రిష్ణగిరి :** క్రిష్ణగిరి ఈ ఆర్ డి గా మురళీమోహన్ బుధవారం బాధ్యతలు చేపట్టారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఆయన పాత్రికే యులతో మాట్లాడుతూ కడప జిల్లా, పొద్దుటూరులో పంచాయతీలో పని చేస్తూ ప్రమోషన్ మీద ఉన్నతాధికారులు క్రిష్ణగిరి ఈ ఓ ఆర్ డి గా బదిలీ చేశారన్నారు. ఉద్యోగ ధర్మం పాటిస్తూ విధుల పట్ల నిర్లక్ష్యం చేయకుండా ప్రజలకు అందుబాటులో ఉంటూ పనిచేస్తానని ఆయన తెలిపారు. గ్రామాల్లో పారిశుద్ధం, ఇంటి పనులు, నీటి సమస్య, వీధిలైట్లు డ్రైనేజీ తదితర పనులపై ప్రత్యేక దృష్టి ఉంచుతానని ఆయన అన్నారు.

## జిల్లా ప్రజా పరిషత్తు స్థాయి సమావేశం

**విశాలాంధ్ర - జడ్పీ కర్నూలు :** జిల్లా ప్రజా పరిషత్ స్థాయి సంఘం సమావేశం ఈనెల 10వ తేదీన జిల్లా ప్రజా పరిషత్ మినీ సమావేశ భవనం నందు జిల్లా పరిషత్ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి ఆధ్వర్యంలో జరుగునని జిల్లా ప్రజా పరిషత్ ముఖ్యకార్యనిర్వహణ అధికారి జి.నాసర రెడ్డిఅన్నారు. పదవ తేదీ ఉదయం 10 గంటలకు రెండవ స్థాయి గ్రామీణ అభివృద్ధి పదకొండు గంటలకు మూడో వస్తాయి వ్యవసాయం 12 గంటలకు ఆరవ స్థాయి సాంఘిక సంక్షేమం ఒంటిగంటకు నాలుగవ స్థాయి విద్య ,వైద్యం రెండు 30 గంటలకు ఐదవ స్థాయి మహిళా అభివృద్ధి ,శిశు సంక్షేమం 3:30 గంటలకు ఒకటి, 7 వస్తాయి ఆర్థిక ప్రణాళిక,పనులు నిర్వహించబడునని స్థాయిసంఘ సమావేశములకు మీకు సంబంధించిన సమయపాలలలో తప్పక హాజరుకావాలని అన్నారు.

## గర్భిణీలకు రక్త బలహీనత లేకుండా చూడాలి

**విశాలాంధ్ర - హొళగుంద :** వెలుగు కార్యాలయంలో బుధవారం ఏబీపీ ప్రోగ్రాం జరిగింది సంకల్ప సప్తః కార్యక్రమానికి ఎంపీపీ తంబాకు నూర్ జాన్‌బీ అధ్యక్షత వహించారు. అంగన్వాడి మండల సూపర్‌వైజర్ శీబా రాణి మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మహిళలు బాలబాలికలు గర్భిణీ బాలింతల అభివృద్ధి కోసం ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారన్నారు. మహిళలు గర్భవతులు బలహీన పడకుండా చూడాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. పౌష్టిక ఆహారం తీసుకోవడం వల్ల మహిళల్లో రోగ నిరోధక శక్తి పెరగడమే కాక బలంగా ఆరోగ్యంగా ఉంటారని అందుకోసం మహిళలు ఆకుకూరలు ,పౌష్టిక పదార్థాలు, పాలు, కోడిగుడ్లు ,మాంసాహారాలు ఎక్కువ మోతాదులో సేవించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ నూర్జహాన్ బి ఎంపీడీవో ఎంఎస్ సుహాసనమ్మ వైద్యాధికారి డాక్టర్ బిందు మాధవి అంగన్వాడీ కార్యకర్తలు ఆయాలు బాలింతలు గర్భిణీ మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# కర్నూలును కరువు జిల్లాగా ప్రకటించాలి

**విశాలాంధ్ర - ఎమ్మిగనూరు :** 2023 ఖరీఫ్ సీజన్ లో సరైన వర్షాల్లేక రైతులు వేసిన అన్ని రకాల పంటలు ఎండిపోవడం జరిగిందని కాబట్టి ప్రభుత్వం తక్షణమే స్పందించి కర్నూలు జిల్లాను కరువు జిల్లాగా ప్రకటించి, తక్షణమే కరువు సహాయక చర్యలు చేపట్టే విధంగా కృషి చేయాలని సిపిఐ, ఏపీ రైతు సంఘం ఆధ్వర్యంలో ఎమ్మిగనూరు నియోజవర్గ శాసనసభ్యులు చెన్నకేశవరెడ్డి గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగిందని సిపిఐ జిల్లా కార్యదర్శి బి.గిడ్డయ్య, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పంపనగౌడ్,జి.రంగన్న తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ కర్నూలు జిల్లాలో ఖరీఫ్ సీజన్ రైతులు వేసిన అన్ని రకాల పంటలు ఎండి పోవడంతో కర్నూలు జిల్లాలో రైతులు అప్పుల పాలై ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితి నెలకొందని వారు తెలిపారు. మరోవైపు కర్నూలు జిల్లా పశ్చిమ ప్రాంతమైన ఆలూరు, ఆదోని,ఎమ్మిగనూరు, మంత్రాలయం, రైతులను ఇప్పటికే అప్పులు పాలై, చేసిన అప్పులను కట్టలేక వలసలు వెళ్లడం జరుగుతుందని,కాబట్టి ఖరీఫ్ సీజన్లో రైతులు తీసుకున్న బ్యాంకు రుణాలను రద్దుచేసి,ఉల్లి,మిర్చి రైతులకు ఎకరానికి లక్ష రూపాయలు నష్టపరిహారం చెల్లించి, పంటల బీమా ఇన్సూరెన్సు 100% ఇవ్వాలని, ఖరీఫ్ సీజన్లో రైతులకు బ్యాంకులో తీసుకున్న రెండు లక్షల రూపాయల వరకు రుణమాఫీ చేయాలని, పత్తి పంటకు 50 వేల నష్టపరిహారం ఇచ్చి, టమోటా వేరుశనగ జొన్న పంటలకు ఎకరానికి 30000 నష్టపరియం ఇప్పించడానికి ప్రజాపతినిధులు చరోచూపాలని వారు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మరో నెలలో రబీ సీజన్ ప్రారంభమవుతుందని ఈ సీజన్లో రైతులకు 90 శాతం సబ్సిడీతో విత్తనాల ఇవ్వాలని, వారు తెలిపారు. ఇప్పటికైనా జిల్లా ప్రజా ప్రతినిధులు స్పందించి కర్నూలు జిల్లాలో కరువు జిల్లాగా ప్రకటించడానికి రాష్ట్ర ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి కర్నూలు జిల్లాగా ప్రకటించే విధంగా కృషి చేయాలని వారు తెలిపారు. లేనిపక్షంలో ప్రజా ప్రతినిధులు ఇల్లు ముందు ఆందోళన చేపడతామని వారు హెచ్చరించారు. ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు బజారి,కాజా,ఇస్మాయిల్ మాలిక్,వీరేష్,శంకర్ మల్లికార్జున, తదితరులు పాల్గొన్నారు.

**పత్తికొండ :** కర్నూలు ను కరువు జిల్లాగా ప్రకటించి తక్షణమే కరువు సహాయక చర్యలు చేపట్టాలని సీపీఐ మండల కార్యదర్శి డి.రాజా సాహెబ్, ఏపీ రైతు సంఘం నియోజకవర్గ అధ్యక్ష, కార్యదర్శులు కారన్న, పెద్ద ఈరన్నలు డిమాండ్ చేశారు. బుధవారం సీపీఐ, ఏపీ రైతు సంఘం ప్రతినిధి బృందం స్థానిక ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవికి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ ఏడాది ఖరీఫ్ సీజన్ లో అరకొర కురిసిన వర్షాలకు రైతులు వేరుశనగ, పత్తి, ఆముదం, కంది, మిరప వంటి పంటలను సాగు చేశారని, సరైన వర్షాలు కురువకపోవడం వల్ల రైతులు వేసిన ప్రధాన పంటలను ఎండిపోయి తీవ్ర కరువు పరిస్థితులు ఏర్పడ్డాయన్నారు. కరువు బారిన నుండి రైతులను కాపాడేందుకు క్షేత్రస్థాయిలో పంట నష్టాన్ని అంచనా వేసి కరువు సహాయక చర్యలు చేపట్టాలన్నారు. పంట పెట్టుబడికి బ్యాంకుల్లో తీసుకున్న రుణాలు అన్నింటిని పూర్తిగా మాఫీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ కార్యదర్శి రామాంజనేయులు, సీపీఐ జిల్లా సమితి సభ్యులు గురుదాస్, తిమ్మయ్య, ప్రజా సంఘాల నాయకులు నెట్టికంటయ్య, రంగన్న, వెంకటరామిరెడ్డి, గుండు భాష, పెద్దయ్య, వెంకట రాముడు, నాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**మంత్రాలయం :** నియోజకవర్గ కేంద్రంలోని మంత్రాలయంలోని ఆ నాలుగు మండలాలలో వర్షాలు కురవక పంటలు ఎండిపోయినాయని ఎండిపోయిన పంటలకు నష్టపరిహారం అలాగే రైతులు పెట్టినటువంటి పెట్టుబడులకు ఖర్చులు కూడా ఇవ్వాలని అలాగే కర్నూలు జిల్లాలో కరువు జిల్లాగా ప్రకటించాలని స్థానిక ఎమ్మెల్యే వై బాలనాగ రెడ్డి కి సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి డి విజయ భాస్కర్ యాదవ్ సిపిఐ నాయకులతో కలిసి వినతి పత్రాలు అందజేశారు ఈ సందర్భంగా సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి వినతిపత్రంతో పాటు ఎమ్మెల్యే కు తెలియజేస్తూ గత వర్షాలు కురవకపోవడంతో రైతులు వారి పెట్టుబడులు పెట్టి నష్టపోయారని కావున రైతులను ఆదుకోవాలని ప్రభుత్వ అధికారులకు ఎన్నిసార్లు వినతలు తో కూడా వినతి పత్రాన్ని అందజేసిన సమస్యలను పరిష్కరించడంలో ఘోరంగా విఫలమయ్యారని అన్నారు కావున రైతులకు నష్టపరిహారం తోపాటు పెట్టబడిన పెట్టుబడులు ఇవ్వాలని అలాగే మంత్రాలయం మండలంలో త్రాగునీటి సమస్య ఇబ్బందిగా ఉండటం వల్ల త్రాగునీటి సమస్యను కూడా పరిష్కరించాలని పాస్ బుక్ ఉన్న ప్రతి రైతుకు రెండు లక్షల వరకు రుణాలు ఇవ్వాలని వారు అన్నారు ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు లక్ష్మణ్ నాయక్ అంజనప్ప వెంకటేశం గబ్రేలు తదితరులు పాల్గొన్నారు.

**ఆదోని రూరల్ :** ఈ ఏడాది అయినా మంచి వర్షాలు కురిసి ఆశించిన మేరకు దిగుబడులు వస్తాయని అనుకున్నప్పటికీ ఖరీఫ్ కాటేయడంతో రైతులు అప్పుల భారాన్ని నెత్తిన పెట్టుకొని దిక్కులు చూస్తున్నారని రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే స్పందించి కర్నూలు జిల్లాలో కరువు జిల్లాగా ప్రకటించే సహాయక చర్యలు చేపట్టాలని సీపీఐ ఆధ్వర్యంలో ఆదోని ఎమ్మెల్యే వై సాయిప్రసాద్‌రెడ్డికి వినతిపత్రం అందచేశారు. బుధవారం సీపీఐ, రైతు సంఘం ఆధ్వర్యంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు అజయ్ బాబు, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు లక్ష్మిరెడ్డి, మండల,పట్టణ కార్యదర్శులు కల్లుబావిరాజు,సుదర్శన్ రైతు సంఘం నియోజకవర్గ అధ్యక్షులు నరసప్ప, ఏఐటీయూసీ జిల్లా సహాయ కార్యదర్శి ఓబి నాగరాజు, నియోజకవర్గ అధ్యక్షులు వెంకన్న,పట్టణ సహాయ కార్యదర్శి కుమారస్వామిలు బుధవారం ఎమ్మెల్యే నివాసంలో ఎమ్మెల్యే సాయి ప్రసాద్ రెడ్డిని కలసి వివరించారు. ఈ కార్యక్రమంలో దొడ్డనకేరి ఉరుకుందు,ఏఐఎస్ఎఫ్ పట్టణ కార్యదర్శి దస్తగిరి పార్టీ ప్రజాసంఘాల నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## విధుల్లో లేని వైద్యులకు మెమోస్ జారీ

### కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాల పర్యవేక్షకులు డాక్టర్ వెంకట రంగారెడ్డి

**విశాలాంధ్ర - కర్నూల్ వైద్యశాల :** కర్నూల్ నగరంలోని ప్రభుత్వ సర్వజన వైద్యశాల అత్యవసర చికిత్సల విభాగము(క్యాజు వాలిటీ)ను సర్వజన వైద్యశాల పర్యవేక్షకులు డాక్టర్ వెంకట రంగారెడ్డి ఆకస్మిక తనిఖీ చేశారు. క్యాజువాలిటీ విభాగంలో డ్యూటీ అసిస్టెంట్ డాక్టర్ న్యూటన్ ఇషాక్, డిఎపి సర్జన్ డాక్టర్ ప్రణీత్,డి ఓఎస్ ఆర్తో డాక్టర్ సత్యనారాయణలు విధుల్లో లేకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. సంబంధిత హెచ్వోడి లకు ఫోన్ చేసి వారి గురించి వాకబు చేశారు. క్యాజువాలిటీ భాగంలో ఎల్లప్పుడూ రద్దీగా ఉండే వేళల్లో డాక్టర్స్ లేకపోవడంపై విచారణకు ఆదేశిస్తూ వారికి మెమోలు జారీ చేశారు. క్యాజువాలిక్యాజువాల్టిలో ఉన్న రోగులను కలిసి రోగుల దగ్గర నుంచి కూడా క్షేమ సమాచారం తెలుసుకున్నారు. క్యాజువాలి విభాగంలో డాక్టర్స్ అందుబాటులో లేకపోతే వెంటనే నాకు సమాచారం ఇవ్వాలని అక్కడ ఉన్న డాక్టర్స్ కు ముఖ్యంగా ఆస్పత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు 24/7 వేళల్లో వైద్యం అందించాలని వైద్యులందరికీ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మెడికల్ డాక్టర్స్ నర్సులు మరియు ఆస్పత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## చేనేత హస్తకళ ప్రదర్శన అమ్మకాలు ప్రారంభం

**విశాలాంధ్ర- కర్నూలు సిటీ :** కర్నూలు నగరంలోని బి.క్యాంపు విజ్ఞాన మందిర్‌లో బుధవారం చేనేత హస్తకళా ప్రదర్శన, అమ్మకాలు ప్రారంభమయ్యాయి.శ్రీ కళాజ్యోతి హ్యాండీ క్రాఫ్ట్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో ప్రదర్శన, అమ్మకాలు ఏర్పాటు చేశారు.మాజీ ఎమ్మెల్యే ఎస్వీ మోహన్ రెడ్డి ప్రదర్శనను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద,మధ్యతరగతికి చెందిన వారికి చేనేత,హస్తకళా వస్తువులు తక్కువ ధరలకు లభిస్తాయని, దసరా,దీపావళి పండుగ నేపథ్యంలో కర్నూలుతో పాటు చుట్టుపక్కల ప్రాంతాల్లోని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు.శ్రీ కళాజ్యోతి హ్యాండి క్రాఫ్ట్ వెల్ఫేర్ సొసైటి నిర్వాహకులు వెంకయ్య మాట్లాడుతూ అక్టోబర్ 25 తేదీ వరకు ప్రదర్శన, అమ్మకాలు కొనసాగుతాయన్నారు. హైదరాబాద్ బ్లాక్ పెయింట్ శారీస్,పోచంపల్లి, బెంగాలి కాటన్, మంగళగిరి, నారాయణపేట, ధర్మవరం, మధ్యప్రదేశ్, టస్కర్, భాగలపూరి శిల్క్ చీరలు, లక్నో చికెన్ చీరలు,కలంకారి,మంగళగిరి,చీరాల,పోచంపల్లి,నారాయణపేట, నారాయణవనం,కలంకారి, పోచంపల్లి, జైపూర్, హర్యానా బెడ్షీట్స్ మరియు గుజరాత్ టాప్స్, తిరుపూర్ బాంబే చెప్పల్స్, ఖాదీ మెటీరియల్స్ , డ్రస్ మెటీరియల్స్, తిరుపూర్ గార్మెంట్స్, బుక్స్, డోర్ కర్టన్స్, ఖాదీ షర్ట్స్, జ్యూట్ లెదర్ బ్యాగ్స్ లభిస్తాయన్నారు.హైదరాబాద్ ముత్యాలు మరియు ఆభరణములు గోల్డ్ కవరింగ్ ఆభరణములు, కొండపల్లి, ఏటికొప్పాక చెక్క బొమ్మలు, వుడ్ కార్వింగ్, సారంగపూర్ ఉడ్ ఐటమ్స్, జైపూర్ పెయింటింగ్స్, తిరుపూర్ గార్మెంట్స్, లాక్కుంగిల్స్, హెర్బల్ పౌడర్స్, కేన్వెదురు, బ్లాక్ మెటల్, బ్లాక్ అండ్ వైట్ మెటల్ బొమ్మలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.

## పాదయాత్ర జయప్రదం చేయండి

**విశాలాంధ్ర - కర్నూల్ లీగల్ :** కర్నూలు మాదిగ లాయర్స్ ఫెడరేషన్. మరియు మాదిగల అనుబంధ సంస్థల ఆధ్వర్యంలో మాదిగల అభ్యునతి కోసం వారి హక్కుల కోసం అహర్నిశలు శ్రమిస్తున్న మంద కృష్ణ మాదిగ ఏబిసిడి వర్గీకరణ కోసం పార్లమెంట్లో బిల్లు ప్రవేశపెట్టాలని మాదిగల విశ్వరూప మహా పాదయాత్ర పేరుతో చలో అలంపూర్ అక్టోబర్ 5 మరియు నవంబర్.7.న హైదరాబాద్ కార్యక్రమం చేపట్టారు. అందుకు మాదిగల హక్కుల కోసం అనాదిగా పోరాటం చేస్తున్నా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదు అందుకే ఎస్సీ వర్గీకరణ పోరు మరింత ఉద్రిక్తత చేస్తూ మాదిగల చైతన్యంతో మా హక్కులు సాధించుకుంటం గత ప్రభుత్వాలు అనేక సార్లు హామీలు ఇచ్చినాప్పటికీ వాటిని నేరవెర్చకుండ మాట తప్పుతున్నవి అందుకే మాదిగలు తమ విశ్వరూపం ప్రదర్శించి పెద్ద యెత్తున ఉద్యమం చేపడతామని అన్నారు. అందుకే మాదిగలు అందరూ ఏకమై అలంపూర్ హైదరాబాద్ మాదిగల విశ్వరూప సబలను విజయవంతం చేయాలని మాదిగ లాయర్ పెడరేశన్ పీలుపు నిచింది. మాదిగ లయర్స్ ఫెడరేషన్ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ రవికాంత్ ప్రసాద్, మాదిగ లాయర్స్ ఫెడరేషన్ సీనియర్ నాయకుడు మాదన్న,జిల్లా అధ్యక్షుడు ప్రభాకర్, జిల్లా కార్యదర్శి బల్గర్ హుస్సేన్, రాజేష్, శ్యామ్, జగదీష ఆధ్వర్యంలో కర్నూల్ పాత బస్టాండు ఆవరణంలో పోస్టర్లను విడుదల చేశారు.

## దశమి మహోత్సవం... దశమి లో ఎలాంటి అనుమతులు లేవు

**విశాలాంధ్ర -గోనెగండ్ల:** మండల కేంద్రమైన గోనెగండ్ల లో స్థానిక గా చింతాలముని,నల్లారెడ్డి స్వామి వారి దశమి మహోత్సవం సందర్భంగా గోనెగండ్ల లో పంచాయతీ అనుమతి లేకుండా ప్రైవేట్ మహిళా జత టెంకాయలు 70/రూ.ప్రకారం అమ్ముతున్నారు.అలాగే గంగారాటం కూడా పంచాయతీ అనుమతి లేకుండా ప్రైవేట్ వ్యక్తి 100/రూ.ప్రకారంగా నడుపుతున్నారు.అలాగే జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో విద్యార్థులకు పరీక్షలు జరుగుతున్నాయి.ఈ సమయంలో దశమి మహోత్సవం సందర్భంగా ట్రాక్టర్ యూనియన్ నాయకులు ఎద్దుల బండ్ల లాగుడు పోటీలకు స్కూల్ హెడ్ మాస్టర్ తో కూడా అనుమతి లేకుండా జరుపుతున్నారు. విద్యుత్ అధికారుల కూడా మిఠాయి అంగళ్ళకు,ఆట బొమ్మలు,గాజుల అంగళ్ళకు విద్యుత్ కొనుగోలు చేస్తున్నారు.దశమి సందర్భంగా ఎలాంటి అనుమతులు లేకుండా ఇన్ని కార్యక్రమాలు జరుపుతున్నారు.అధికారులు చోద్యం చూస్తున్నారు.కావునా ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

అనుమతులు లేకుండా ఎద్దుల బండ్ల లాగుడు పోటీలు, గంగారాటం

**గ్రామ పంచాయతీ జూనియర్ అసిస్టెంట్ సతీష్ కుమార్ వివరణ కోరగా :** గ్రామంలో టెంకాయలు, గంగారాటం లు,మా దగ్గర ఎలాంటి అనుమతులు తీసుకోలేదు...మేము కూడా వారికి నోటీసులు జారీ చేస్తామని అన్నారు.

**స్కూల్ హెడ్‌మాస్టర్ నాగభూషణం వివరణ కోరగా :** స్కూల్ లో ఎద్దుల బండ్ల లాగుడు పోటీలు పెట్టుతున్నట్లు ట్రాక్టర్ యూనియన్ నాయకులు కోరారు.నేను గ్రామానికి సంబంధించి దశమి మహోత్సవం సందర్భంగా ఈ కార్యక్రమానికి ఉద్దేశించి చేసుకోండి చెప్పాను.కానీ ట్రాక్టర్ యూనియన్ నాయకులు డీఈఓ నుంచి అనుమతి తీసుకోండి చెప్పాను.

## జగనన్న ఆరోగ్య సురక్ష ప్రజలకు వరం

**విశాలాంధ్ర- పత్తికొండ:** జగనన్న ఆరోగ్య సురక్ష ప్రజలకు వరం అని ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి తెలిపారు. బుధవారం మండలంలోని నలకదొడ్డి గ్రామంలో జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంపును ఎమ్మెల్యే పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన జగనన్న ఆరోగ్య సురక్ష పథకానికి ప్రజల నుంచి మంచి స్పందన లభిస్తుందని, ఇక మీదట గ్రామాలలోని ప్రతి ఒక్కరికి వైద్య సదుపాయాలు లభించడం జరుగుతుందన్నారు. రాయితీ సెనగ విత్తనాల పంపిణీ : మండలంలోని నలకదొడ్డి గ్రామంలో రైతులకు రాయితీ సెనగ విత్తనాలను ఎమ్మెల్యే శ్రీదేవి చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రబీ సీజన్లో రైతులు పంటలు సాగు చేసుకునేందుకు గాను ప్రభుత్వం రాయితీ సెనగ విత్తనాల ను రైతు భరోసా కేంద్రాల లో అందుబాటులో ఉంచడం జరిగిందని, రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ నారాయణ దాసు, ఎంపీడీవో కవిత, వ్యవసాయ శాఖ ఏవో వెంకట రాముడు, జడ్పిటిసి ఉరుకుందమ్మ, ఎంపీటీసీ శ్రీనివాసులు, వైఎస్ఆర్ సీపీ నాయకులు బాబు రెడ్డి, కారం నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## అనారోగ్యంతో వైసీపీ నాయకుడు మృతి

**విశాలాంధ్ర - దేవనకొండ రూరల్ :** మండల పరిధిలోని కప్పట్రాళ్ల గ్రామానికి చెందిన వైసీపీ నాయకుడు రాము తండ్రి వన్నూరప్ప 70 సంవత్సరాలు అనే వ్యక్తి అనారోగ్యంతో మంగళవారం మృతి చెందాడు. ఈ విషయం తెలుసుకున్న మంత్రి జయరామ్ సోదరుడు గుమ్మనూరు శ్రీనివాసులు, జెడ్పిటిసి కిట్టు, వైసీపీ మండల కన్వీనర్ కప్పట్రాళ్ల మల్లికార్జున, వైసీపీ నాయకులు దివాకర్ నాయుడు,వి.శ్రీనివాసులు. కరివేముల వీరేష్ ఆ గ్రామానికి వెళ్లి మృతి చెందిన వన్నూరప్ప భౌతికయానికి పూలమాలవేసి నివాళులర్పించి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు.

## పీకలబెట్టలో జగనన్న ఆరోగ్య సురక్ష

**విశాలాంధ్ర - పెద్దకడబూరు :** మండల పరిధిలోని పీకలబెట్ట గ్రామంలో జగనన్న ఆరోగ్య సురక్ష పథకం కింద ఎంఎల్ హెచ్పీ ఆవంతిక వైద్య సిబ్బంది బుధవారం ప్రతి ఇంటికి వెళ్లి వైద్య పరీక్షలు నిర్వహించి సర్వే చేశారు. ఈ సందర్భంగా వైసీపీ నాయకులు మూకిరెడ్డి మాట్లాడుతూ ప్రతి పేదవాడు అనారోగ్య సమస్యలతో బాధ పడకూడదని ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఎంతో ప్రతిష్టాత్మకంగా ఆరోగ్య సురక్ష కార్యక్రమం అమలు చేస్తున్నారని తెలిపారు. జగనన్న ఆరోగ్య సురక్ష పథకం పేదలకు ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మూలింటి లక్ష్మి, ఉప సర్పంచ్ నాగరాజు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.


ADONI MUNICIPALITY

e.Procurement Short Tender Notice

Roc.No.19/2023-24-EI Dated : 04-10-2023

Invites Tender Notice under GGMP Funds

Down Loding Start Date and time : 05-10-2023 @05.00pm

Down Loding End Date and time : 13-10-2023 @03.00pm

For further details the tenderer may visit e-procurement platform on www.tender.apeprocurement.gov.in or Cell No.98499 06650

Commissioner, Adoni Municipality